**పత్రికా ప్రకటన** **తేది.29.07.2017.**

## హాస్పటల్‌లో బ్యాగ్ దొంగతనం చేసిన ఇద్దరు నిందితులతో పాటు ఒక జువెనైల్ అరెస్ట్
## మొత్తం సుమారు రూ. 30 వేల చోరీ సొత్తు సెల్ ఫోన్ మరియు యాక్టివా స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.28.07.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గణదల మూడువంతెల వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ది.10/11.07.2017 నెలలో రాత్రి సమయంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి మొగల్‌రాజపురం, పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డులోగల, ట్రస్ట్ హస్పటల్‌లో తెల్లవారు జామున 04.00 గం॥ల సమయంలో మూడవ అతస్తులోని ఒక రూమ్‌లోకి ప్రవేశించి అక్కడ ఒక బెడ్‌పైన ఆడమనిషి, మరొక బెడ్‌పైన మగ మనిషి నిద్రిస్తుండగా ఆడమనిషి బెడ్ ప్రక్కన ఉన్న పర్సులోని నగదును, మరియు మగ మనిషి బెడ్‌పై ఉన్న ఒక పర్సులోని నగదును, ప్రక్కనే టేబుల్‌పై ఉన్న అప్పో సెల్ ఫోన్-1, రెడ్‌మీ సెల్ ఫోన్-1, మైక్రోవేక్స్ సెల్ ఫోన్-1, మొత్తం మూడు సెల్ ఫోన్‌లు దొంగించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదు మరియు ఒక సెల్ ఫోన్‌లును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మాచవరం పరిధి, మొగల్‌రాజపురం, బందెల దొడ్డికి చెందిన 1) కాకర్లమూడి రాకేష్ (25 సం॥) 9వ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం పెయింటింగ్ పని చేస్తూ చెడు వ్యసనాలకు అలవాలుపడి సత్యన్నారాయణపురం, మాచవరం పోలీసు స్టేషన్‌లో చోరీకేసులలో అరెస్టు అయ్యి జైలుకువెళ్ళి జైలునుండి విడుదలయ్యి బయటకు వచ్చి తన స్నేహితులైన అదే ప్రాంతానికి చెందిన 2) కమ్మంపాటి నాగరాజు (21 సం॥) 9వ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు మరో 3) జువెనైల్ (16 సం॥) ప్రింటింగ్ ప్రెస్‌నందు పనిచేస్తున్నాడు వీరి ముగ్గురు కలసి చెడు వ్యసనాలకు అలవాటుపడి వీరు సంపాదించి డబ్బులు చాలక ఏదైనా దొంగతనం చేసి వాటిద్వారా వచ్చే డబ్బులుతో జల్సాలు చేయాలని నిచ్చయించుకుని వీరి ఇంటిదగ్గర ఉన్న షేక్ భాషా అను అతని దగ్గర చిన్నపని ఉన్నది అని చెప్పి అతని తెల్లరంగు యాక్టివా ఎపి07సిఎస్0344ను తీసుకుని దానిపైన ఈ ముగ్గురూ కలసి ది.10/11.07.2017వ తేది తెల్లవారు జామున 04.00గం॥ల సమయంలో పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డులోగల, ట్రస్ట్ హస్పటల్ వద్దకు ఈ ముగ్గురు వెళ్ళి బయట కమ్మంపాటి నగరాజు, జువెనైల్ బండి స్టాట్‌చేసి రడీగా ఉండమని చెప్పి కాకర్లమూడి రాకేష్ హాస్పటల్ మూడవ అతస్తులోగల ఒక రూమ్‌లోకి ప్రవేశించి అక్కడ ఒక బెడ్‌పైన ఆడమనిషి, మరొక బెడ్‌పైన మగ మనిషి నిద్రిస్తుండగా ఆడమనిషి బెడ్ ప్రక్కన ఉన్న పర్సులోని నగదును, మరియు మగ మనిషి బెడ్‌పై ఉన్న ఒక పర్సులోని నగదును, ప్రక్కనే టేబుల్‌పై ఉన్న అప్పో సెల్ ఫోన్-1, రెడ్‌మీ సెల్ ఫోన్-1, మైక్రోవేక్స్ సెల్ ఫోన్-1 మొత్తం మూడు సెల్ ఫోన్‌ల్లు దొంగిలించి ఈ ముగ్గురు అక్కడ నుండి పారిపోయినారు.

ఈ నేపథ్యంలో సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు ది.28.07.2017న ఈ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వీరి వద్దనుండి రూ.30,000 వేల నగరు, రెడ్‌మీ సెల్ ఫోన్-1ను మరియు దొగతనానికి ఉపయోగించిన తెల్లరంగు యాక్టివా ఎపి07సిఎస్0344ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది మరియు జువెనైల్‌ను జువెనైల్ హోమ్‌కు పంపడమైనది.

-- xx --